మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

NAMASTE TELANGANA


పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..


మంగళవారం TUESDAY 28.5.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4

సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 354 ‖ వెల (Price) రూ.6.50


మంగళవారం, సూర్యోదయం: 5-41, సూర్యాస్తమయం: 6-46. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు వైశాఖ మాసం కృష్ణ పక్షం తిథి: పంచమి పగలు 3-24 వరకు. నక్షత్రం: ఉత్తరాషాఢ ఉదయం 9-33 వరకు, తదుపరి శ్రవణం. వర్జ్యం: పగలు 1-25 నుంచి పగలు 2-57 వరకు. రాహుకాలం: పగలు 3-29 నుంచి సాయంత్రం 5-06 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-18 నుంచి ఉదయం 9-10 వరకు, పునర్ దుర్ముహూర్తం: రాత్రి 11-07 నుంచి రాత్రి 11-51 వరకు. అమృతకాలం: రాత్రి 10-38 నుంచి రాత్రి 12-10 వరకు. వాస్తు కర్తరి సమాప్తం.



## 3 రోజులు ఘనంగా దశాబ్ది వేడుకలు

- బీఆర్‌ఎస్ తరపున కార్యక్రమాలు.. కేసీఆర్ నిర్ణయం
- జూన్ 1 న అమరులకు పుష్పాంజలి.. కొవ్వొత్తుల ర్యాలీ
- 2న తెలంగాణభవన్‌లో దశాబ్ది ఉత్సవాల ముగింపు సభ
- 3న రాష్ట్ర వ్యాప్తంగా కార్యక్రమాలు, జెండావిష్కరణలు

హైదరాబాద్, మే 27 (నమస్తే తెలంగాణ): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దశాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించాలని పార్టీ అధ్యక్షుడు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు నిర్ణయించారు. జూన్ 1 నుంచి 3వ తేదీ వరకు మూడురోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా ఈ వేడుకలను నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఉద్యమ నేతగా కేసీఆర్ తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే కాకుండా సాధించిన రాష్ట్రాన్ని పదేండ్లు తన నాయకత్వంలో అభివృద్ధి చేశారని, ఈ సందర్భంగా దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని బీఆర్‌ఎస్ › 2వ పేజీలో

## సర్కారీ వేడుక ఒక్క రోజు

- అవతరణ ఉత్సవాలకు ఏర్పాట్లు
- జూన్ 2న రాష్ట్ర గీతం ఆవిష్కరణ
- ట్యాంక్‌బండ్‌పై కళా ప్రదర్శనలు
- వేడుకల ఏర్పాట్లపై సీఎస్ సమీక్ష

› 2

# రాష్ట్రంలో సోంబీర్!

## కొత్త మద్యం బ్రాండ్లకు గేట్లెత్తిన సర్కార్

- మధ్యప్రదేశ్‌కు చెందిన కంపెనీకి రేవంత్ సర్కార్ అనుమతి
- అధికారికంగా వెల్లడించిన సోం డిస్టిలరీస్ అండ్ బ్రూవరీస్
- వారం క్రితం కొత్త బ్రాండ్ తెచ్చే ఆలోచనే లేదన్న జూపల్లి
- ఎవరూ దరఖాస్తు కూడా చేయలేదన్న ఎక్సైజ్‌శాఖ మంత్రి
- నమస్తే తెలంగాణ కథనంపైనా జూపల్లి కృష్ణారావు రుసరుస
- వారం తిరిగేలోగా కొత్త బీర్ బ్రాండ్‌కు అనుమతులు
- సోం డిస్టిలరీస్, బ్రూవరీస్ సంస్థ చుట్టూ అన్నీ వివాదాలే
- కాంగ్రెస్‌కు ఎన్నికల ఫండింగ్‌లో అగ్రగామి కంపెనీ ఇదే!
- ఆ పార్టీ నేత దిగ్విజయ్‌సింగ్‌కు అత్యంత ప్రియమైన సంస్థ
- గతంలో ఆధారాలతో బయటపెట్టిన మధ్యప్రదేశ్ మీడియా



హైదరాబాద్, మే 27 (నమస్తే తెలంగాణ): త్వరలో కొత్త మద్యం బ్రాండ్లను తీసుకొచ్చే ఆలోచనే లేదని, తమకు లేని ఆలోచన పుట్టిస్తున్నారని గత మంగళవారం రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మీడియాతో చెప్పారు. కొత్త ప్రభుత్వంలో ఇప్పటివరకు ఎవరూ కొత్త మద్యం బ్రాండ్ ప్రవేశపెడతామని దరఖాస్తు కూడా చేసుకోలేదని, మద్యం కొత్త పాలసీపై తాము ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని కూడా స్పష్టంచేశారు. తమ ప్రభుత్వంపై తప్పుడు వార్తలు ప్రచురించిన నమస్తే తెలంగాణపై రూ.100 కోట్లకు పరువు నష్టం దావా వేస్తామని హెచ్చరించారు. కానీ సరిగ్గా వారం కూడా తిరగకముందే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కొత్త మద్యం కంపెనీలు తమ ఉత్పత్తులను రాష్ట్రంలో అమ్ముకోవడానికి అనుమతులు ఇచ్చే ప్రక్రియను మొదలుపెట్టింది. నమస్తే తెలంగాణ › 3వ పేజీలో

### దరఖాస్తులేవీ రాలేదు!

ప్రజాస్వామ్యంలో కొత్త మద్యం బ్రాండ్లను కోరుకునే హక్కు ప్రజలకు ఉన్నది. ప్రజలు ఏది కోరుకుంటే.. దానికి ఇండెంట్ పెడతారు. వాటిని అడ్డుకునే హక్కు ప్రభుత్వానికి, నాయకులకు ఉండదు. త్వరలో కొత్త మద్యం బ్రాండ్లను తీసుకొస్తున్నారనే వార్త అబద్ధం. ప్రభుత్వానికి లేని ఆలోచనను పుట్టిస్తున్నారు. ఇప్పటివరకు కొత్త మద్యం బ్రాండ్ కోసం మాకెవరూ దరఖాస్తు చేసుకోలేదు.

-ఈ నెల 21న గాంధీభవన్‌లో మీడియాతో మంత్రి జూపల్లి



### జూపల్లి ఝూటా మాటలు

- 24మంది మృతితో ఎంపీలో కంపెనీ సీజ్
- ఇప్పుడు అదే సంస్థ తెలంగాణలోకి ఎంట్రీ › 3
- కొత్త బ్రాండ్ల దరఖాస్తులు రాలేదన్న మంత్రి
- తమకు అనుమతులిచ్చారని 'సోం' ప్రకటన
- మంత్రిది అబద్ధమా? లేక రేవంతే డీల్ చేశారా?
- ఆధారాలతో ప్రశ్నించిన బీఆర్‌ఎస్ నేత క్రిశాంక్

# సన్నబియ్యం టెండర్లు రద్దు

విమర్శల నేపథ్యంలో వెనక్కి తగ్గిన ప్రభుత్వం

- రద్దు చేసినట్టు పౌరసరఫరాల మంత్రి ఉత్తమ్ వెల్లడి
- బియ్యం కిలో రూ.57 చొప్పున కోట్ చేసిన బిడ్డర్లు
- మార్కెట్ ధర కన్నా అధిక కోట్‌పై విమర్శల వెల్లువ
- ప్రభుత్వానికి 330 కోట్ల నష్టమంటూ ఆరోపణలు



హైదరాబాద్, మే 27(నమస్తే తెలంగాణ): సన్నబియ్యం టెండర్ల వ్యవహారంపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తిన నేపథ్యంలో ప్రభుత్వం దిద్దుబాటు చర్యలకు దిగింది. సన్న బియ్యం టెండర్లను రద్దు చేసినట్టు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. తమ వద్ద ఉన్న సన్నధాన్యంతో బియ్యం సరఫరా చేస్తామని పేర్కొన్నారు. దీంతో భారీ కుంభకోణానికి అడ్డుకట్ట పడిందని, ప్రభుత్వానికి భారీ మొత్తంలో నష్టం తప్పినట్టయిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవల గురుకులాలతోపాటు మధ్యాహ్న భోజనం పథకం కోసం 2.20 లక్షల టన్నుల సన్న బియ్యం కొనుగోలుకు పౌరసరఫరాల సంస్థ టెండర్లు పిలిచింది. టెండర్లలో నాలుగు సంస్థలు పాల్గొని బిడ్ దాఖలు చేశాయి. ఆయా కంపెనీలు రింగ్ అయినట్టుగా ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నాలుగు సంస్థలు కూడా దాదాపు ఒకే ధరను కోట్ చేయడం గమనార్హం. ఒక్కో సంస్థ కేవలం 10 పైసల తేడాతో బిడ్ దాఖలు చేసినట్టు తెలిసింది. సగటున కేజీకి రూ.57 చొప్పున ధర కోట్ చేశాయి. టెండర్లను బహిర్గతం చేసిన తర్వాత ధరపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. బహిరంగ మార్కెట్‌లోనే రూ.42-45 మధ్య కేజీ సన్న బియ్యం లభించే పరిస్థితి ఉంటే, రూ.57కు కొనుగోలు చేయాలన్న పౌరసరఫరాల శాఖ నిర్ణయంపై విమర్శలు వెల్లువెత్తాయి. టెండర్ల మాటున రూ.330 కోట్ల కుంభకోణం › 5వ పేజీలో

### వడ్ల టెండర్లు రద్దా?.. గడువు పొడిగింపా?

- ధాన్యం లిఫ్టింగ్‌పై ప్రభుత్వం తర్జనభర్జన.. బిడ్డర్లకు ఇచ్చిన గడువు 23తో పూర్తి
- జూన్ 6 తర్వాతే సర్కారు నిర్ణయం.. పౌరసరఫరాల సంస్థకు మరింత నష్టం › 5



# కీరవాణిని తలదన్నేటోడు తెలంగాణల ఉన్నడా?

- మనదగ్గర ఒక్కరున్నా నాకు చూపెట్టు
- సోనియాగాంధీ ఇటలీకి చెందినామె..
- తెలంగాణ ఇచ్చిందని రాష్ట్రాన్ని వదిలేసినమా?
- నా కీర్తిని అడ్డుకునే ప్రయత్నం చేసుకోండి
- దర్శకుడు ప్రేమ్‌రాజ్‌పై అందెశ్రీ చిందులు!
- జయజయహే.. సంగీత సారథ్యంపై వివాదం
- సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఆడియో

హైదరాబాద్, మే 27 (నమస్తే తెలంగాణ): 'తెలంగాణలో కీరవాణిని తలదన్నే సంగీత దర్శకుడు ఉన్నరా? ఒక సంగీత దర్శకుడి పేరు చెప్పు' అంటూ అందెశ్రీ అన్నట్టుగా ఓ వివాదాస్పద ఆడియో వైరల్ అవుతున్నది. జయజయహే తెలంగాణ గీతానికి ఆంధ్రా ప్రాంతానికి చెందిన కీరవాణి సంగీతాన్ని అందించడంపై తెలంగాణవాదుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్న వేళ ఈ ఆడియో వైరల్ కావటం అగ్గి రాజేసింది. ఒక వేళ తెలంగాణ గీతానికి కీరవాణి సంగీతం పనికి రాకుంటే, ఇటలీ వనిత అయిన సోనియాగాంధీ ఇచ్చిన తెలంగాణను వదిలేస్తామా? అని అందెశ్రీ ప్రశ్నించారు. 'రాష్ట్రం ఇచ్చిన సోనియా తెలంగాణ ఆడబిడ్డ కాదు. భారతదేశ వనిత కూడా కాదు. ఇటలీకి చెందిన మహిళ. అయినా ఆమె ఇచ్చిన తెలంగాణ మనకు సంబురం అయినప్పుడు ఇదెలా తప్పవుతుంది' అని అన్నారు. సినీ దర్శకుడు ప్రేమ్‌రాజ్, అందెశ్రీకి మధ్య ఫోన్ సంభాషణ యథాతథంగా..

ప్రేమ్‌రాజ్: అన్నా.. నమస్తే నేను ప్రేమ్‌రాజ్.

**అందెశ్రీ: చెప్పండి సార్.**

ప్రేమ్‌రాజ్: అన్నా.. గా పాట మీద అందరికీ కొంచెం ఇబ్బందికరంగా ఉన్నది.

**అందెశ్రీ: ఏం ఇబ్బంది ఉన్నది.**

ప్రేమ్‌రాజ్: మీరు పాడిన పాట పెట్టాలని మేం అప్పుడు వీడియోల మీద వీడియోలు పెట్టినం. అప్పుడు ఆ ఆవేదన ఉండేగనీ. ఇప్పుడు చేసినపనికి దీన్ని చూసి బాధ అనిపిస్తున్నది. కీరవాణి ఎందుకన్నా చేయడం.

**అందెశ్రీ: ఎవరు చెయ్యాలె?**

ప్రేమ్‌రాజ్: తెలంగాణలో ఎంతమంది లేరు. ఎవరైనా చేయొచ్చు.


**అందెశ్రీ: ఒక సంగీత దర్శకుని పేరు చెప్పు?**

ప్రేమ్‌రాజ్: ఒక్క సంగీత దర్శకుడు ఏందన్నా.. ఎంత మంది లేరన్న నేను పది మందిని సూపిస్త.

**అందెశ్రీ: నేను అడుగుతున్న కదా. కీరవాణిని తలదన్నే సంగీత దర్శకుడి పేరు చెప్పు నాకు. తెలంగాణ రాష్ట్రం మనకు ఇచ్చిన సోనియా తెలంగాణ ఆడబిడ్డ కాదు. వాస్తవానికి భారతదేశ వనిత కూడా కాదు పాపం.**


ప్రేమ్‌రాజ్: అవి టెక్నికాలిటీస్ అన్నా.

**అందెశ్రీ: ఒక ఇటలీకి చెందిన అమ్మాయి. ఆమె ఇచ్చిన స్వతంత్రం, ఆమె ఇచ్చిన తెలంగాణ మనకు సంబురమైనప్పుడు. ఒక అనుభవం అంటం, నేను సినిమాకు కూడా చూడలేదు** › 2వ పేజీలో



### తెలంగాణ విద్యార్థిని అమెరికాలో మృతి

యాదాద్రికి చెందిన సౌమ్య యాక్సిడెంట్‌లో దుర్మరణం › 7



### టీచర్ల మధ్య సర్కార్ తగువు

- 6, 7 తరగతులకు ఫిజిక్స్ టీచర్లే గణితం చెప్పాలంటూ విద్యాశాఖ ఆదేశాలు
- ఉత్తర్వులపై ఉపాధ్యాయ సంఘాల మండిపాటు › 7






- విత్తన వెతలు.. రైతుల బారులు



జీలుగ, పచ్చిరొట్ట విత్తనాల కోసం రైతులు పడిగాపులు పడుతున్నారు. గంటల తరబడి లైన్లలో నిరీక్షిస్తున్నారు. › 5
కామారెడ్డి జిల్లాకేంద్రంలోని గాంధీగంజ్‌లో సోమవారం ఉదయం నుంచి జీలుగ విత్తనాల కోసం బారులు తీరిన రైతులు

# ఎమ్మెల్సీ పోలింగ్ 69%

- నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఉమ్మడి జిల్లాల గ్రాడ్యుయేట్ ఉప ఎన్నిక పోలింగ్ ప్రశాంతం
- ఓటమి భయంతో డబ్బులు పంచిన కాంగ్రెస్
- ఎలాంటి చర్యలూ తీసుకోని అధికారులు
- జూన్ ఐదోతేదీన నల్లగొండలో ఓట్ల లెక్కింపు

హైదరాబాద్, మే 27 (నమస్తే తెలంగాణ): నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఉమ్మడి జిల్లాల గ్రాడ్యుయేట్ శాసనమండలి ఉప ఎన్నిక సోమవారం ప్రశాంతంగా ముగిసింది. 68.65 శాతం ఓట్లు పోలయ్యాయి. 2021లో జరిగిన పోలింగ్ 76.73 శాతం కంటే ఎనిమిది శాతం ఓటింగ్ తక్కువగా నమోదైంది. ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభం కాగా, ఓటర్లు ఉత్సాహంగా ముందుకొచ్చారు. ఉదయం నుంచే మహిళా › 2వ పేజీలో



సోమవారం ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటుహక్కును వినియోగించుకునేందుకు సిద్దిపేట జిల్లా చేర్యాలలోని పోలింగ్ కేంద్రంలో బారులు తీరిన పట్టభద్రులు

# మధుమేహం మటుమాయం

- రోగి షుగర్ వ్యాధిని సంపూర్ణంగా నయం చేసిన చైనా పరిశోధకులు
- 11 వారాల్లోనే ఇన్సులిన్‌కు చెల్లు
- 'సెల్ థెరపీ'తో అసాధ్యం సుసాధ్యం
- వైద్య చరిత్రలో గొప్ప ముందడుగుగా అభివర్ణిస్తున్న శాస్త్రవేత్తలు



(స్పెషల్ టాస్క్ బ్యూరో)

హైదరాబాద్, మే 27 (నమస్తే తెలంగాణ): ప్రపంచంలోని ప్రతీ పది మందిలో ఒకరు డయాబెటిస్‌తో బాధపడుతున్నారు. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడానికి ఇన్సులిన్ వంటి ఇంజెక్షన్లు, మందులను తరుచూ వాడటం డయాబెటిస్ రోగులకు ఇబ్బందిగా మారింది. అంతేకాదు, డయాబెటిస్ చికిత్సకు ప్రపంచవ్యాప్తంగా 2021 ఒక్క ఏడాదిలోనే 966 బిలియన్ డాలర్లను రోగులు ఖర్చు చేయాల్సి వచ్చింది. దీంతో ఈ వ్యాధిని సమూలంగా నయంచేయడానికి ప్రపంచవ్యాప్తంగా శాస్త్రవేత్తలు ఎన్నో ప్రయోగాలు చేస్తూనే ఉన్నారు. అయితే, డయాబెటిస్ చికిత్సలో చైనా పరిశోధకులు వేసిన ముందడుగు వైద్య శాస్త్రంలో కీలక మైలు రాయిగా చెప్పుకొంటున్నారు. కారణం.. డయాబెటిస్ రోగికి షుగర్ వ్యాధిని సంపూర్ణంగా నయం చేయడమే.

**ఏమిటీ ప్రయోగం?**

క్లోమంలోని కణజాలంపై షుగర్ వ్యాధి ఏ విధంగా ప్రభావం చూపిస్తున్నదో కృత్రిమ అల్గారిథమ్ ద్వారా తొలుత విశ్లేషిస్తారు. అనంతరం రోగి రక్తంలోని మూల కణాలను (సీడ్ సెల్స్) తీసుకొని సెల్ థెరపీతో వాటిలో కొన్ని మార్పులు చేస్తారు. ఆ › 8వ పేజీలో